ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# సి బి ఎస్ సి పదవ తరగతి ఫలితాల్లో..
# శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం.!

**--జిల్లా స్థాయి ర్యాంక్ కైవసం.!**

**..రెండో బ్యాచ్‌లోనే 100% ఫలితాలతో రికార్డు సృష్టించిన శాంతినికేతన్ విద్యార్థులు.!**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16:**
నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన శ్రీ శాంతినికేతన్ సీబీఎస్సీ స్కూల్ ఇటీవల విడుదలైన సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాల్లో అసాధారణ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో అగ్రగామిగా నిలిచింది. శ్రీ శాంతినికేతన్ సీబీఎస్సీ పాఠశాల ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే, కేవలం రెండో బ్యాచ్‌తోనే ఈ స్థాయి ఫలితాలను సాధించడం నంద్యాల విద్యా వర్గాల్లో ఒక గొప్ప సంచలనంగా మారింది.

**విజయకేతనం:**

జిల్లా స్థాయి ర్యాంక్: పాఠశాలకు చెందిన టాపర్ సి. యశ్వంత్ కుమార్ 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించి, 96.2% స్కోరుతో జిల్లా స్థాయి ర్యాంకును కైవసం చేసుకున్నారు.

**వంద శాతం ఉత్తీర్ణత:**

ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణులై, పాఠశాల 100% ఫలితాలను నమోదు చేసింది.

మెరుగైన ఫలితాలు యశ్వంత్ కుమార్‌తో పాటు ఏకంగా 22 మంది విద్యార్థులు 400 కంటే ఎక్కువ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటిచెప్పారు.

**ఘనంగా సన్మాన కార్యక్రమం**

ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో “విజయోత్సవ అభినందన సభ” అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ర్యాంకర్ సి. యశ్వంత్ కుమార్‌ను మరియు అతని అద్భుత విజయంలో వెన్నంటి నిలిచి ప్రోత్సహించిన అతని తండ్రి ని పాఠశాల ఛైర్మన్ సుధాకర్ వేదికపై శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ర్యాంకర్లందరికీ ఛైర్మన్ చేతుల మీదుగా మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ..

”మా సీబీఎస్సీ పాఠశాల ప్రారంభించిన రెండో బ్యాచ్‌లోనే ఈ స్థాయిలో సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాలు రావడం, జిల్లా స్థాయి ర్యాంకును సాధించడం మా విద్యా సంస్థ యొక్క నాణ్యతకు నిదర్శనం. మా విద్యార్థుల నిరంతర శ్రమ, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదండ్రుల నమ్మకం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైంది,” అని హర్షం వ్యక్తం చేశారు.




పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందిస్తూ, విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.










# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన
# మహానంది ఆణిముత్యం..!

**..మునగనూరు సుశాంత్.**

**ఆంధ్ర ప్రగతి మహానంది, ఏప్రిల్ 16:**
ఏపీ ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కుటుంబంలో ఆనందోత్సవాలను నింపిన ఆణిముత్యం. బుధవారం వెలువడిన ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలలో మహానంది మండలం పార్వతీపురం కాలనీకి చెందిన మాజీ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు మునగనూరు రమేష్ ప్రథమ కుమారుడు మునగనూరు సుశాంత్ విజయవాడలోని శస్త్ర జూనియర్ కళాశాలలో చదివి ఎంపీసీ గ్రూపు నందు 1000 కు గాను 981 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. తమ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి మొదటి నుండే చదువులో చురుగ్గా ఉండాలని నిర్ణయించుకున్నానని విద్యార్థి తెలుపుతున్నాడు. విషయం తెలుసుకున్న పలువురు కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య కుల సంఘాల నాయకులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో అతను మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




# మిద్దె చిన్న ఉసేని మాతృమూర్తి మృతి పట్ల
# ఎన్ఎండి ఫయాజ్ సంతాపం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16:**
నంద్యాల మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని మాతృమూర్తి మరణించడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఫయాజ్ నేడు బొమ్మల సత్రం సమీపంలోని గాంధీనగర్‌లో ఉన్న మిద్దె చిన్న ఉసేని నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఉంచిన మాతృమూర్తి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు . అనంతరం మిద్దె చిన్న ఉసేని ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఆ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

# ఫాతిమా హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన
# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 16:**
నంద్యాల పట్టణంలోని స్థానిక సంజీవనగర్ గేటు నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని గురువారం టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఫాతిమా హైస్కూల్ 1990-91 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చదువుకున్న పాఠశాల మిత్రులందరూ ఒకటై ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు . స్వచ్ఛమైన చల్లని మజ్జిగ, తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా హైస్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొమ్ము శ్రీహరి, జిల్లెల్ల శ్రీరాములు, బాలు మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంఘ సంస్కరణలకు ఆద్యుడు కందుకూరి
# వీరేశలింగం సేవలు చిరస్మరణీయం

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**డోన్ వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 16:** డోన్ పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయము నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డోన్ వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఎర్పాటు చేసిన కార్యక్రమాని ముఖ్య అథిదిగా డోన్ వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు హాజరై సంఘ సంస్కరణలకు ఆద్యుడు శ్రీ కందుకూరి వీరేశలింగం గారి జయంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు జి సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి ,వ్యవసాయ అధికారులు ఎంఎస్వి మధు, ఇసాక్, ప్రమీల ,మధు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటానికి స్పందించి,
# నీటిని విడుదల చేసిన జిల్లా కలెక్టర్.

**..సిపిఐ, రైతు సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈకి ధన్యవాదములు.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 16:** ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగం జరిపిన రాజీలేని పోరాటం చివరకు విజయం సాధించింది. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద పది గ్రామాల రైతులు కదం తొక్కడంతో జిల్లా యంత్రాంగం దిగివచ్చింది. గత కొద్ది రోజులుగా సాగునీరు అందక చేతికొచ్చిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే, కన్నీరుమున్నీరవుతున్న రైతులకు అండగా సిపిఐ శ్రేణులు అండగా నిలిచాయి. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా, పరిశ్రమల ప్రయోజనాల కోసం అధికారులు మొండి వైఖరి ప్రదర్శించడాన్ని ఎండగడుతూ చేపట్టిన ధర్నా చివరకు అధికార యంత్రాంగంలో చలనం తెచ్చింది. ముచ్చుమర్రి వద్ద ఈ నెల 14వ తేదీ మంగళవారం నిరసన తెలుపుతున్న రైతులు, పంప్ హౌస్ పరిశీలనకు వచ్చిన జాయింట్ కలెక్టర్ వాహనాన్ని అడ్డుకుని, రోడ్డుపై బైఠాయించి తమ ఆవేదనను వినిపించడంతో ప్రభుత్వం స్పందించక తప్పలేదు. సుమారు 3300 ఎకరాల్లో వరి, మినుము, నువ్వుల పంటలు తేమ లేక వాడిపోతున్నాయని, అధికారులు స్పందించకుంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు తెగేసి చెప్పారు. ఈ ఆందోళన తీవ్రతను గమనించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈ తక్షణమే సానుకూలంగా స్పందించారు. పంటలను కాపాడేందుకు యుద్ధప్రాతిపదికన కాల్వలకు నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల స్పందనతో పంట పొలాలకు సాగునీరు చేరడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ విజయంపై నంద్యాల సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, రైతు సంఘం నేతలు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్నలు హర్షం వ్యక్తం చేశారు. “రైతాంగ పోరాటానికి స్పందించి నీటిని విడుదల చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈకి ధన్యవాదాలు“ అని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఎర్రజెండా నీడన రైతులు కదిలితే ఏ శక్తినైనా ఎదిరించి హక్కులను సాధించుకోవచ్చని ఈ పోరాటం మరోసారి నిరూపించిందని వారన్నారు.

# పరిశ్రమలు రాకుండా కుట్ర

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి**

**అమరావతి,ఏప్రిల్ 16ఆంధ్ర ప్రగతి**
ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ’అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా’ అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002
AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

